ఓం శ్రీసాయిరాం

చదువులన్నియు చదివి చాలా వివేకియై
మదిని తన్నెరుగడు మందమతుడు
ఎంత చదువు చదివి ఏరీచి ఉన్నను
హీనుడవగుణంబు మానలేడు.
తరచి చదువు చదువ తర్కవాదమెగాని
పూర్ణజ్ఞానమెపుడు పొందలేడు
చదువులన్నియు చదివి చావంగనేటికి
చావులేని చదువు చదువవలయు.

ఆచరణలో లేని చదువులు ఎన్ని చదివినా ప్రయోజనం లేదు. ఎన్ని బిరుదులు పొందినప్పటికీ, ఎన్ని డిగ్రీలు తీసుకున్నప్పటికీ చదివిన చదువును ఆచరణలో పెట్టనివాడు అల్పుడేగాని, విద్యావంతుడు కాదు. ఈనాడు అజ్ఞానులు ఎవరంటే, ఎక్కువ చదువులు చదివి ఆచరణలో పెట్టినటువంటివారే పెద్ద అజ్ఞానులు. పిల్లలుకూడా వారినే అనుసరిస్తూ, వారి అడుగుజాడలలో నడుస్తున్నారు.

ప్రశ్న1. విద్యార్థులు భగవంతునితో ఎట్లా సంబంధము పెట్టుకోవాలి?

భగవంతుడు నీకంటే ప్రత్యేకంగా బయట లేదు, నీలోనే ఉన్నాడు. నీలో ఉన్నటువంటి భగవంతునిపట్ల నీవు ప్రేమను కలిగియుండాలి. భగవంతుడు ప్రత్యేకంగా ఒకచోట ఉన్నట్లయితే అతనితో సంబంధబాంధవ్యములు పెట్టుకోవచ్చును. కాని, భగవంతుడు ఎక్కడో ప్రత్యేకంగా లేడు. God is in you, with you, above you, below you, behind you. అలాంటి భగవంతునితో సంబంధం పెట్టుకోవటమంటే ఏమిటి? అది భౌతికమైన సంబంధం కాదు. నీవూ భగవంతుడూ ఒకటే అని భావించాలి. 'భగవంతుడు నాలోనే ఉన్నాడు' అనే విస్వాసాన్ని నీవు అభివృద్ధి పరచుకోవాలి.

ప్రశ్న2. ఆధ్యాత్మికంగా కలిగే పరిణామానికి గుర్తులేమిటి?

భగవంతుని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నానా లేక ప్రాపంచికమైన భావంతో జీవిస్తున్నానా అని నిన్ను నీవు పరీక్ష చేసుకోవాలి. 'కష్టసుఖములు రెండింటియందుకూడను నేను ఏకభావముతో జీవిస్తున్నాను' అనే నమ్మకం నీకు సంపూర్ణంగా కలగాలి. దీనికి సంబంధించిన కొన్ని సూచనలు అప్పుడప్పుడు నీకు భౌతికంగాను, స్వప్నమందును కనుపించవచ్చును లేక కనిపించకపోవచ్చును. ఇంతకుమించి ఆధ్యాత్మికంగా కలిగే పరిణామానికి ప్రత్యేకమైన గుర్తులేవీ లేవు. నీయందు భక్తి పెరుగుచున్నదా, తరుగుచున్నదా అనే విషయాన్ని నీకు నీవే గుర్తినిచుకోవాలి. నీయొక్క విశావసంపైనై నీవు ఆధారపడి వుంటుండాలు.

ప్రశ్న 3. సాయి విద్యావిధానంలో ఆధ్యాపకులకు ఏవిధమైన గుణములుండాలి? అధాయపకుడు ఏవిధంగా మెలగాలి? విద్యార్థులతో క్రమశిక్షణ ఏవిదంగా పాటింపజేయాలి?

అధ్యాపకులకు విద్యార్థులను అణకువతో, మన్నించే మాటలతో అదుపులో పెట్టాలి. 'వీరు నా విద్యార్థులు కదా'యని వారిని ఇష్టానుసారంగా వదలిపెట్టకూడదు. వారికి కొంతవరకు స్వచ్ఛ యిచ్చినప్పటికీ, మధ్యమధ్యలో బ్రేకువేస్తూ రావాలి. అవసరమైనప్పుడు శిక్షించాలి. ఈ శిక్ష అనేది ఒక హెచ్చరికగా ఉండాలి. అధ్యాపకుడు అధ్యాపకుని స్థాయిలోనే ఉండి, క్లాసురూమ్‌లో అందరికీ తగినటువంటి సదుపాయములను కలిగించి, అందరినీ సంతోషపెట్టే విధంగా జాగ్రత్తగా మెలగాలి.

ప్రశ్న4. మానవతా విలువలలో ఆదర్శమూర్తిగా రూపొందటానికి అధ్యాపకుడు ఏవిధంగా ప్రయత్నించాలి?

అదే చాలా ముఖ్యమైనది. అధ్యాపకుడు విద్యార్థులతో సరైన రీతిలో ప్రవర్తించాలి. అప్పుడే విద్యార్థులుకూడను తనను అనుసరిస్తారు. అధ్యాపకుడు విద్యార్థులకు ఏది చేయకూడదని చెబుతున్నాడో అది తాను చేయకుండా ఉండాలి. ఇంతేగాక విద్యార్థులకు ఏవిధమైన ఆహారము భుజించాలని చెబుతున్నాడో తానుకూడను అట్టి ఆహారమునే భుజించాలి. 'మీరు మాంసము, చేపలు తినకూడదని చెప్పి తాను మాత్రము తింటూ ఉంటే, పిల్లలు అతని మాటలను ఎలా అనుసరిస్తూరు? పిల్లలకు చెప్పేటువంటిది మొట్టమొదట తాను స్వయంగా అనుసరించి చూపాలి. నేను టీచరునుకదాయని అహంకారంగా, యిష్టమువచ్చినట్లు ప్రవర్తించకూడదు. పిల్లలతో, అణకువగాను, మెలకువగావీ, వినయంగాను, ప్రేమగాను మెలగాలి.

అంక క్లాసులో కేవలం మగపిల్లలే ఉంటే ఫరవాలేదుగాని, ఆడపిల్లలు ఉన్నప్పుడు అధ్యాపకుడు మరింత జాగ్రత్తగా, సరైన రీతిగా ప్రవర్తించాలి. ఆడపిల్లలను తన సిస్టర్స్‌గా భావించాలి. తన స్వయం సిస్టర్స్‌ను ఏవిధంగా తాను గౌరవిస్తూ, ఆనందింపజేస్తూ ఉంటాడో అదేవిధముగా వారినికూడా ఆనందింపజేయాలి. అప్పుడే వారికి చక్కని గుణముకూడను తాను నేర్పినవాడౌతాడు. ఈవిధంగా తాను ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతూ విద్యార్థులకు బోధించాలి.

ప్రశ్న5. పిల్లలయొక్క చదువు విషయంలో తల్లిదండ్రులను ఎట్లా పాలుపంచుకొనేటట్లు చేయాలి?

ముఖ్యంగా పిల్లలకు తాము ఏది బోధిస్తున్నారో దానిని తల్లిదండ్రులుకూడను అనుసరిస్తూ రావాలి. అప్పుడే పిల్లలు మంచివారుగా తయారౌతారు. పిల్లల ఎదుట తల్లిదండ్రులు సంసార విషయాములు ఏమాత్రం చర్చించకూడదు. ఇంతేకాక, తమకున్న కష్టాలను, ఆర్థికపరమైన ఇబ్బందులను పిల్లలకు యేమాత్రం తెలుపకూడదు. వాటిని తమ మనస్సులోనే ఉంచుకొని, పిల్లలకు ఆనందాన్ని పంచటానికి ప్రయత్నించాలి. వారిని సరియైన రీతిలో అభివృద్ధికి తెప్పించాలి. పిల్లలతో చెప్పించుకొనకుండా తల్లితండ్రులే వారికి సరియైన మార్గాన్ని నిరూపించాలి. తమ అదర్శవంతముగా నడచుకొని పిల్లలకు తగిన స్ఫూర్తిని, ధైర్యాన్ని అందించాలి. పిల్లలుకూడను తల్లిదండ్రులయొక్క అభీష్టములను గుర్తించి వర్తించాలి. వారికి ఏమాత్రం శ్రమ కలిగించకూడదు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని వారిని సాకుతూ వస్తారు. తమకు ఎన్ని కష్టములు ఉన్నప్పటికీ వాటిని మనసులోనే దాటిపెట్టుకొని, పిల్లలను ఆనందపెట్టటానికి కృషిచేస్తారు. అటువంటి పరిస్థితిలో పిల్లలు తల్లిదండ్రులకు ఏ కించిత్ బాధ కలిగించినా వారు క్రుంగిపోతారు. 'తల్లిదండ్రులయొక్క త్యాగముచేతనే నేనింత అభివృద్ధికి వచ్చాను' అనే కృతజ్ఞతా భావం పిల్లలో భద్రంగా ఉండాలి.